క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై రాజేష్

వేపాడ: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో సోంపురం-ఆనందపురం ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వల్లంపూడి ఎస్సై రాజేష్ గురువారం ప్రారంభించారు. వేసవిలో ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గజపతినగరం: ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గజపతినగరం తాలూకా అధ్యక్షుడు కె.సుధాకర్ పట్నాయక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 30న రాజమహేంద్రవరంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉద్యోగులంతా ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

చెరువుగట్టు పరిశీలన



చెరువుగట్టును పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

గంట్యాడ: మండలంలోని పెదవేమలి గ్రామంలో నాయడు చెరువుగట్టును అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి జేసీబీతో తవ్వేసి తన పొలానికి రోడ్డు వేసుకున్నాడు. దీనిపై గ్రామానికి చెందిన రైతు సన్యాసినాయుడు బుధవారం తహసీల్దార్‌కు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఇరిగేషన్ డీఈ ఎస్.పాండు, ఏఈ తమ్మినాయుడు గురువారం గ్రామానికి వెళ్లి చెరువుగట్టును పరిశీలించారు. గట్టును తవ్వేసిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు వారు తెలిపారు. ఈ చెరువు కింద 1200 ఎకరాల ఆయకట్టు ఉంది.

వృద్ధాశ్రమానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాత రామదాసు

చీపురుపల్లి: పట్టణంలోని శ్రీబాపూజీ వృద్ధాశ్రమానికి పీఎస్.లక్ష్మీపురం గ్రామానికి చెందిన దన్నాన రామదాసు రూ.10 వేలు విరాళం అందజేశారు. తన కుమార్తె దన్నాన హేమలత పుట్టినరోజు సందర్భంగా గురువారం ఈ మొత్తాన్ని ఆశ్రమం నిర్వాహకుడు కోట్ల లక్ష్మణరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాహ వార్షికోత్సవాలు, పుట్టినరోజు వేడుకల పేరుతో వృథా ఖర్చులు చేయకుండా ఆశ్రమంలో వృద్ధుల కోసం ఖర్చు చేయాలని ప్రజలను కోరారు.


పిల్లలను ఎండలో తిరగనీయొద్దు



చిన్నారులతో మాట్లాడుతున్న డాక్టర్ సాయికృష్ణ

గజపతినగరం రూరల్: మూడేళ్ల లోపు చిన్నారులను తొమ్మిది దాటిన తరువాత ఎండలో తిరగనీయొద్దని మరుపల్లి ఆస్పత్రి డాక్టర్ సాయికృష్ణ సూచించారు. మండలంలోని మదుపాడ గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. నీరు, ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలని, ఎండలో ఎక్కువగా తిరిగితే వడదెబ్బకు గురికావడంతో పాటు చర్మవ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. చేతులశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

జాబ్‌కార్డుకు దరఖాస్తు చేసుకోండి



ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్ లక్ష్మి, ఉపాధిహామీ సిబ్బంది

జామి: ఉపాధిహామీ పథకం పనుల కోసం ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చెందిన వారు జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ చిప్పాడ లక్ష్మి కోరారు. ఈ మేరకు స్థానిక ఎస్సీ కాలనీలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జాబ్‌కార్డు లేనివారికి కార్డు మంజూరుతో పాటు వంద రోజులు పని కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీఎల్ఆర్‌సీ కోర్స్ డైరెక్టర్ కె.చిన్నంనాయుడు, ఏపీఓ శేఖర్, ఉపాధిహామీ సిబ్బంది, మేట్లు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మొద్దు

- జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

చీపురుపల్లి రూరల్(గరివిడి): ఎన్నికల ముందు బయటకు వస్తారు, ఏవేవో చెప్తారు, అమరావతిలో బొమ్మలు చూపినట్లు మోసపు మాటలతో మాయం చేస్తారని ప్రతిపక్ష టీడీపీ నాయకుడు చంద్రబాబును ఉద్దేశించి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విమర్శలు చేశారు. గరివిడి మండలం కోడూరు గ్రామంలో గురువారం సాయంత్రం నిర్వహించిన 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గడపగడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గ్రామంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్క కోడూరు పంచాయతీలో ఉన్న పేదలకు రూ.13.67 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందజేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఎప్పుడైనా పేదలకు పది రూపాయలు అందించిందా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిందేమీ లేదుకానీ.. ఈ మధ్య కొత్తగా సెల్ఫీలు అంటూ ఫొటోలు దిగి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో మంత్రి బొత్స సత్యనారాయణ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి పనులను సెల్ఫీలు తీసి పెట్టామంటే మీ ఫోన్లలో జీబీలు కూడా సరిపోవన్నారు. మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ప్రజలు ఆశీస్సులు, దీవెనలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.భాస్కరరావు, తహసీల్దార్ టి.గోవింద్, స్థానిక సర్పంచ్ గేదెల కృష్ణవేణి, ఉపసర్పంచ్ గేదెల శంకరరావు, నాయకులు గేదెల ఆదినారాయణ, గరివిడి సన్యాసి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు, పలు పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎర్రజెండానే ఏకైక మార్గం



మాట్లాడుతున్న సీపీఎం నేత సూర్యనారాయణ

శృంగవరపుకోట: ప్రజాధనాన్ని దోచేసి కార్పొరేట్లకు పంచిపెడుతున్న నరేంద్ర మోదీ సర్కారును కూల్చేందుకు ఎర్రజెండానే ఏకైక మార్గమని వామపక్ష నేతలు ఉద్ఘాటించారు. స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో గురువారం వామపక్ష నేతల ప్రచారభేరి ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ.. మోదీ హయాంలో నిరుద్యోగం, నిత్యావసర ధరలు పెరిగిపోయాయని, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 2 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి కనీసం 2 లక్షలు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, నోట్ల రద్దు, జీఎస్టీ, గ్యాస్, పెట్రోల్ ధరల పెంపుతో పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం మోపారని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అమ్మేస్తున్న ఘనుడు మోదీ అని దుయ్యబట్టారు. మూడేళ్లలోనే అదానీ, అంబానీలను అపర కుబేరులుగా మార్చారని విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై అన్ని పక్షాలు ఐక్యపోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ నేతలు డి.అప్పలరాజు, మద్ది కృష్ణ, షేక్ స్వామి, సీపీఎం నేతలు జి.అప్పలరాజు, చల్లా జగన్, మద్దిల రమణ, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయీబ్రహ్మణ సంఘం నేతలు

జామి: నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.వి.దుర్గారావు పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 2వ తేదీన రాజాంలో సంఘం జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నాయీబ్రాహ్మణుల అభ్యున్నతికి అనేక జీఓలు విడుదల చేసినా.. అధికారులు ఆ జీఓలను అమలు చేయడం లేదన్నారు. దేవాలయాల్లో కల్యాణ కట్టల్లో పనిచేస్తున్న వారికి జీఓ 110 ద్వార వేతనాలు అందించాలన్నారు. జిల్లా మహాసభల్లో నాయీబ్రాహ్మణుల సమస్యలు చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక సంఘం నేతలు పట్నాల రమణ, వి.రామాంజనేయులు, చిన్నారావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవత పండగలు ప్రారంభం



అమ్మవారికి పూజలు చేస్తున్న ఝాన్సీలక్ష్మి

చీపురుపల్లి: పట్టణంలోని జి.అగ్రహారంలో గ్రామదేవతల పండగలు గురువారం ప్రారంభమయ్యాయి. మే 3 వరకు జరగనున్నాయి. జి.అగ్రహారం, కొత్తఅగ్రహారం, రిక్షాకాలనీ ప్రాంతాల్లో గ్రామదేవతల పండగ నిర్వహిస్తున్నారు. రిక్షాకాలనీలో ఉన్న భూలోక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి చీరలు చూపించి, పసుపు, కుంకుమతో పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. అలాగే ఈ నెల 30న జి.అగ్రహారంలోని కనకమహాలక్ష్మి ఆలయంలో, మే 2న జి.అగ్రహారంలోని పైడితల్లి ఆలయంలో భక్తులు మొక్కులు సమర్పించుకోనున్నారు. పన్నెండు సంవత్సరాలు తరువాత వచ్చిన పండగ కావడంతో మూడు గ్రామాలకు చెందిన వారంతా ఏకమై పండగను ఘనంగా జరుపుకుంటున్నారు.

భూలోకమ్మను దర్శించుకున్న ఝాన్సీ..

చీపురుపల్లి: పట్టణంలోని రిక్షా కాలనీలో వెలసిన శ్రీభూలోకమ్మ వారిని మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి గురువారం దర్శించుకున్నారు. జి.అగ్రహారం, రిక్షా కాలనీ, కొత్తఅగ్రహారంలో గ్రామదేవత పండగలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఝాన్సీలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఆమె వెంట ఎంపీపీ ఇ.వెంకటనర్సమ్మ, జెడ్పీటీసీ వి.శిరీష, సర్పంచ్ ఎం.సుధారాణి, పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

నేడు ప్రజావేదిక

దత్తిరాజేరు: 2021–22 సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి శుక్రవారం ఉదయం ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఏపీఓ సత్యవతి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులతో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీ, పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు చెప్పారు. అన్ని పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

సచివాలయ సేవలపై ఆరా..

మెరకముడిదాం: రెండురోజుల్లో సిటిజన్ అవుట్‌రీచ్ సర్వే పూర్తిచేయాలని ఎంపీడీఓ పి.రామకృష్ణ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని గర్భాం గ్రామసచివాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఆధార్ సర్వీసులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈకేవైసీ అప్‌డేట్ చేయాలని, సిటిజన్ అవుట్‌రీచ్ సర్వే పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. విధులకు సమయానికి హాజరుకావాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఉపాధిహామీ ఏపీఓ ఎస్.పెదఅప్పలనాయుడు ఉన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ చల్లా చలంనాయుడు

బొండపల్లి: మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రతీ సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.కొత్తవలసలో ఇటీవల పిడుగు పడి గ్రామంలోని వీధిలైట్లు అన్నీ పాడయ్యాయని, వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు కోరారు. అలాగే గొట్లాం ఎస్సీకాలనీలో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ కోరారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఎంపీడీఓ ఎ.వేదవతి, డీటీ ఆర్.శంకరరావు, విద్యుత్‌శాఖ ఏఈఈ శంకరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి



బల్లంకిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ పట్నాయక్

వేపాడ: గృహనిర్మాణ లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలని ఎంపీడీఓ కేఎస్ఎస్‌వీ పట్నాయక్ కోరారు. వీలుపర్తి, బల్లంకి సచివాలయాలను గురువారం ఆయన సందర్శించారు. వీలుపర్తిలో సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. విధుల నిర్వహణ, ప్రజా సమస్యలు, పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు తదితర వివరాలపై ఆరా తీశారు. అనంతరం గృహనిర్మాణాలను పరిశీలించారు. బల్లంకిలో జగనన్న లేఅవుట్‌ను, సొంత స్థలాల్లో గృహాలు నిర్మిస్తున్న లబ్ధిదారులను కలిసి నిర్మాణాలు పూర్తిచేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, తదితరులు ఉన్నారు.

పశువుల సంరక్షణపై అవగాహన

గజపతినగరం రూరల్: వేసవికాలంలో పశువుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తుమ్మికాపల్లి పశువైద్యుడు శశిభూషణ్ అన్నారు. మండలంలోని కాలంరాజుపేట సచివాలయం పరిధిలో గురువారం పశువ్యాధుల పట్ల పాడిరైతులకు అవగాహన కల్పించారు. వేసవిలో పశువుల పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎండలు అధికంగా ఉన్నందున ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే మేతకు తీసుకెళ్లాలని, పరిశుభ్రమైన నీటిని అందించాలని, మధ్యాహ్న సమయంలో నీడలో వాటిని కట్టాలని, లేదంటే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

శృంగవరపుకోట: మూలబొడ్డవర ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఎస్.దారరాజు నేతృత్వంలో నిర్వహించిన ఈ సంబరాల్లో విద్యార్థులు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో పాటు బొడ్డవర పాఠశాల ఉపాధ్యాయులు గోపాలరావు, టి.అప్పారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొత్తవలసలో భారీ వర్షం

కొత్తవలస: కొత్తవలస, లక్కవరపుకోట మండలాల్లోని పలు ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. అప్పటివరకు భానుడి భగభగలతో అల్లాడిన ప్రజలకు వర్షంతో ఉపశమనం లభించింది. ఈదురుగాలులకు మామిడి కాయలు రాలిపోవడంతో రైతులు నష్టపోయారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

కొత్తవలస: ఏ ఒక్క గర్భిణి కూడా రక్తహీనతతో బాధపడకూడదని జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారి పి.రత్నకుమారి అన్నారు. మండలంలోని వియ్యంపేట పీహెచ్‌సీ, తుమ్మికాపల్లి హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. మాతాశిశు సంరక్షణ కార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. టీకాలు సకాలంలో తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హెచ్.వి పద్మావతి, ఎంఎల్‌హెచ్‌పీ కామేశ్వరి, ఆరోగ్య సహాయకుడు సత్యారావు పాల్గొన్నారు.

ముగిసిన ఉపకరణాల ఎంపిక శిబిరం



మాట్లాడుతున్న ఏడీ జగదీష్

కొత్తవలస: మండలంలోని మంగళపాలెం గ్రామంలో శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్టు, కోల్‌కతాకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ లోకోమోటారు డిజెబిలిటీ (ఎన్ఐఎల్‌డీ) ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన దివ్యాంగుల గుర్తింపు శిబిరం గురువారంతో ముగిసింది. ఈ శిబిరానికి విజయగనరం, విశాఖపట్నం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలకు చెందిన దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వారిలో 650 మందిని వివిధ ఉపకరణాలు అవసరమని గుర్తించినట్లు ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు తెలిపారు. వారికి త్వరలోనే ఉపకరణాలు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ సంక్షేమశాఖ ఏడీ జగదీష్ మాట్లాడుతూ.. ఎందరో దివ్యాంగులకు గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ కొత్తజీవితాలను ప్రసాదించిందని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ఐఎల్‌డీ ప్రతినిధి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో బాలికలదే పైచేయి

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కేజీబీవీలు, మోడల్‌స్కూళ్లు, గురుకుల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు సత్తాచాటారు. ఉత్తీర్ణతలో బాలురుపై బాలికలు పైచేయి సాధించారు.



ఆర్.అనూష (ఎంపీసీ 968) | సీహెచ్.లలిత (ఎంపీసీ 925) | ఎల్.వెంకటలక్ష్మి (ఎంపీసీ 959)



కె.ఎర్నికుమారి (బైపీసీ 927) | ఐ.చైతన్య (సీఈసీ 897) | ఎ.దివ్య (ఎంఈసీ 801)

వేపాడ: ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఏపీ సాంఘిక గురుకుల బాలికల పాఠశాల నుంచి 72 మంది ప్రథమ సంవత్సర పరీక్షలకు హాజరుకాగా..29 మంది పాసైయారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 75 మంది హాజరుకాగా.. 38 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఉషారాణి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఆర్.అనుష (968), బి.హైమ (961), బైపీసీలో ఎస్.రమాదేవి (958), ఎస్.స్వాతి (946) మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఫస్టియర్‌లో ఎంపీసీలో వై.హరిప్రియ (393), బైపీసీలో టి.శైలజ (401) మార్కులు సాధించారు.

కేజీబీవీ నుంచి 25 మంది విద్యార్థినులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయగా.. 21 మంది ఉత్తీర్ణత సాధించారు. 15 మంది ఫస్టియర్ పరీక్షలకు హాజరుకాగా 9 మంది పాసైయారు. సెకండ్ ఇయర్‌లో సీహెచ్.లలిత (925), ఫస్ట్ ఇయర్‌లో జి.గాయత్రి (485) కాలేజీ టాపర్లుగా నిలిచారు.

ఆదర్శపాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 39 శాతం, ద్వితీయ సంవత్సరంలో 58 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రిన్సిపాల్ ఆర్.ఈశ్వరరావు తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ నుంచి యు.శ్రీను (438), బైపీసీలో జి.అనూష (400), సీఈసీలో జి.శ్యామల (341), ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎల్.వెంకటలక్ష్మి (959), బైపీసీలో కె.ఎర్నికుమారి (927), సీఈసీ నుంచి ఐ.చైతన్య (897), ఎంఈసీలో ఎ.దివ్య (801) మార్కులు సాధించి కాలేజీ టాపర్లుగా నిలిచారు.

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



దుర్గలక్ష్మి (ఎంపీసీ 429) | పి.భవాని (ఎంపీసీ 944) | ఆర్.పద్మ (ఎంపీసీ 902)

చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి కేజీబీవీ నుంచి 31 మంది ఫస్ట్ ఇయర్ పరీక్షలకు హాజరుకాగా.. 20 మంది ఉత్తీర్ణులయ్యారు. 36 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయగా.. 26 మంది పాసయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో దుర్గాలక్ష్మి (429), సెకండ్ ఇయర్ ఎంపీసీలో పి.భవానీ (944) మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారు. వీరితో పాటు ఆర్.పద్మ (902), జి.పూజిత (888), జి.ప్రమీల (897), ఆర్.జీవిత (895), ఎం.శ్రావణి (880), పి.మానస (864), ఎ.దివ్య (852), టి.మానస, సీహెచ్.హైమావతి (848) మార్కులు సాధించినట్లు ఎస్‌ఓ ధనలక్ష్మి తెలిపారు.

గాయత్రీ విద్యార్థుల ప్రతిభ



వి.మాధురి (బైపీసీ 402) | కలిశెట్టి హరిణి (ఎంపీసీ 973) | ఎస్.అరుణ (ఎంపీసీ 447)

చీపురుపల్లి: ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని గాయత్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఫస్ట్ ఇయర్ బైపీసీలో వి.మాధురి (402), ఎంపీసీలో ఎస్.అరుణ (447) మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో కలిశెట్టి హరిణి (973) మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.

ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల సత్తా..



వానపల్లి వెంకటరమ్య (ఎంపీసీ 967) | వై.ఎ.అంకిత రోషరి (బైపీసీ 977) | జి.శైలజ (బైపీసీ 964)



సి.గాయిత్రీ (సీఈసీ 926) | ఐ.హేమ (సీఈసీ 909) | జి.దిలీప్ (ఎంపీసీ 427)



డి.సాయిశ్రీ (బైపీపీ 402) | జి.సరిత (సీఈసీ 425) | పి.శ్రవంతి (ఎంపీసీ 976)

కొత్తవలస: మండలంలోని అర్థన్నపాలెం సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వి.వెంకటరమ్య (967), బైపీసీలో వై.ఎ.అంకితరోషరి (977), సీఈసీలో సి.గాయత్రి (926), ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో జి.దిలీప్ (427), బైపీసీలో డి.సాయిశ్రీ (402), సీఈసీలో జి.సరిత (425) మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. అలాగే కొత్తవలస మండల కేంద్రానికి చెందిన పి.శ్రవంతి ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో 976 మార్కులు సాధించింది.

ఒకేషనల్ కోర్సుల్లో..

గజపతినగరం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ విద్యార్థులు సత్తా చాటారు. సివిల్ ఇంజినీరింగ్ టెక్నీషియన్ (సీఈటీ)లో ఎర్ర శ్రీరాములు 935, అకౌంటింగ్ అండ్ టాక్సేషన్‌లో బెల్లాన గీత 928, చల్లా ప్రల్లిక 904, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)లో జెర్రి గీత 933, సివిల్ ఇంజినీరింగ్ టెక్నీషియన్‌లో చింతపల్లి దేవీప్రసాద్ 900, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో దాసరి లత 914, ఆవాల నందిని 925 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ విజయకుమారి తెలిపారు.

వివేకానంద విజయ పరంపర



ఎర్ర శ్రీరాములు (935) | జెర్రి గీత (933) | బెల్లాన గీత (928)



ఆవాల నందిని (925) | దాసరి లత (914) | చల్లా ప్రవల్లిక (904)



చంతపల్లి దేవీప్రసాద్ (900)

శృంగవరపుకోట: పట్టణంలోని వివేకానంద విద్యాసంస్థల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో అయితిరెడ్డి అనూష (987), దమరసింగి ఎర్నిజ్యోతి (976), బీల మెరీషా(976), ఊత లావణ్య(976), ఎంపీసీ నుంచి అల్లు హారిక(983), బైలపూడి హర్షిత(982), సింగంపల్లి సాయిసంజయ్ (976) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పాటిపిరెడ్డి ప్రమీల(455), గుమ్మాల శరణ్య(455), సి.హెచ్.చంద్రశేఖర్(452), బైపీసీ నుంచి పి.సుమలత(427), కిలపర్తి హేమ(411), బోని అర్చన(411) మార్కులు సాధించారు.

మెరిసిన 'పుణ్యగిరి' విద్యార్థులు

శృంగవరపుకోట: ఇంటర్ ఫలితాల్లో పుణ్యగిరి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యాసంస్థల అధినేత ఎల్.సత్యనారాయణ చెప్పారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో గుణశెట్టి హేమలత 985, దారపురెడ్డి నాగమణి 985, బైపీసీ నుంచి అద్దిపల్లి మహేశ్వరి 980, శానాపతి లీల 950, హెచ్ఈసీ నుంచి మజ్జి చంద్రక్రాంతి 933 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో గండెం తిలోత్తమ 464, బైపీసీలో గొంప మణికంఠ 434, హెచ్ఈసీలో శానాపతి పావని 475 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

జగనన్నే మా నమ్మకం



లబ్ధిదారులతో మాట్లాడుతున్న సర్పంచ్ నాయుడు, కన్వీనర్ చిరంజీవి

దత్తిరాజేరు: మండలంలోని వంగర గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సర్పంచ్ డీఎస్‌పి నాయుడు ఆధ్వర్యంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు ఎలా ఉందని అడగగా..ప్రతీ ఒక్కరూ జగనన్న పాలనకు మద్దతిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులను అభినందించిన ఎంపీ బెల్లాన



విద్యార్థులకు మిఠాయిలు తినిపిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన పట్టణంలోని ఆదిత్య జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ గురువారం అభినందించారు. ఆదిత్య కళాశాల స్థాపించిన తొలి సంవత్సరంలోనే ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించారు. ఎంపీసీ గ్రూపులో గవిడి రమాదేవి 458, ఆర్.నవీన్ 455, చందక లీలావతి 451 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. అంతేకాకుండా 26 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు. వీరందరినీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఆయన తనయుడు బెల్లాన వంశీకృష్ణ అభినందించారు.